www.aksharadarbar.com
బుధవారం 03, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :129 | పేజీలు : 05 | వెల : 05

సమన్వయంతో పనిచేద్దాం

ఈవీడీఎం కమిషనర్ ఏవీ రంగనాథ్

04

సొంత గూటికి కేకే

ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కేశవరావు

04

- పీసీసీ అధ్యక్ష పదవి ఎంపిక కూడా...!
- ఏకాభిప్రాయం కుదరకపోవడమే కారణం..

మంత్రివర్గ విస్తరణ
వాయిదా ?

రాష్ట్ర కేబినెట్ విస్తరణ వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఆరు మంత్రి పదవులు భర్తీ చేయాలని భావించినా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదా వేసినట్లు సమాచారం. బీఆర్ఎస్ నుంచి శాసనసభ్యుల చేరికలు పూర్తయిన తర్వాతే ముందుకువెళ్లాలని హైకమాండ్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. వారం పది రోజుల తర్వాతే మరోసారి సమావేశమై పీసీసీ ఛీఫ్ ఎంపికతోపాటు మంత్రివర్గ విస్తరణపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- బీఆర్ఎస్ శాసనసభ్యుల చేరిక పూర్తయిన తర్వాతే ముందుకు..
- పదిరోజుల తర్వాత మరోసారి సమావేశం అయ్యే అవకాశం
- కాంగ్రెస్లో తీవ్ర ఉత్కంఠ రేపుతున్న ఢిల్లీ పరిణామాలు

04

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- జూలై 4తో ముగియనున్న జిల్లా పరిషత్, జెడ్పీటీసీల పాలన
- 5 నుంచి జడ్పీల్లో ప్రత్యేకాధికారుల చేతుల్లోకి పగ్గాలు..
- స్పెషల్ ఆఫీసర్ గా కలెక్టర్ లేదా ఏసీలకు బాధ్యతలు?
- స్థానిక సంస్థల ఎన్నికలపై రాని స్పష్టత
- రిజర్వేషన్లు, కుల గణన తర్వాతే ఎలక్షన్స్ !

పరిషత్‌ల్లో
ప్రత్యేక పాలన

02

- ముగిసిన ఎంపీపీలు, ఎంపీటీసీల పదవీకాలం
- రేపటి నుంచి మండల పరిషత్ ల్లో విధుల్లోకి స్పెషలాఫీర్లు..

జిల్లా, మండల పరిషత్లలో ప్రత్యేక అధికారుల పాలనకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పాలన కొనసాగుతోంది. ఇక నేడు (బుధవారం) మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీల పాలన ముగిసింది. రేపు (గురువారం) జిల్లా పరిషత్ ఛైర్మన్లు, జెడ్పీటీసీల పదవీకాలం ముగియనుంది. దీంతో మండల, జిల్లా పరిషత్లలో ప్రత్యేక పాలన అనివార్యమైంది. ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపే అవకాశం లేకపోవడంతో రోజువారీ కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తోంది. ఈక్రమంలోనే మండల పరిషత్లకు ప్రత్యేక అధికారులుగా జిల్లా స్థాయి అధికారులను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి విధుల్లో చేరాలని స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లా పరిషత్లకు సైతం ఆయా జిల్లా కలెక్టర్ లేదా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. జిల్లా పరిషత్ లో స్పెషల్ ఆఫీసర్లు శుక్రవారం నుంచి విధుల్లో చేరనున్నారు. దీనిపై గురువారం ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రానుంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ఉపాధి కూలీగా ఎంపీటీసీ సభ్యురాలు

అభివృద్ధి కోసం తపించిన ఎంపీటీసీ సభ్యురాలు తాను చేసిన పనులకు ప్రభుత్వం నుంచి చెల్లింపులు లేకపోవడంతో చివరికి స్థానిక కూలీలతో కలిసి ఉపాధి హామీ పనులకు వెళ్తున్న ఉదంతం ఇది. హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని కంఠాత్మకూరు గ్రామంలో ఈ పరిస్థితి చోటుచేసుకుంది.

- అక్షర దర్బార్, పరకాల

04

- అభివృద్ధి పనులకు సొంత డబ్బు పెట్టుబడి
- ప్రభుత్వం నుంచి అందని బిల్లులు
- వడ్డీతో తడిసి మోపైడైన అప్పు
- చివరకు కూలీలతో కలిసి ఉపాధి బాట

ఉద్యోగుల బదిలీలకు రంగంసిద్ధం

- జనరల్ ట్రాన్స్‌ఫర్లపై నిషేధం ఎత్తివేత
- 5 నుంచి 20 వరకు ప్రక్రియ..

తెలంగాణ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యోగుల సాధారణ బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. జనరల్ ట్రాన్ఫర్లపై నిషేధాన్ని ఎత్తివేసింది. ఈమేరకు సీఎస్ శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 5 నుంచి 20 వరకు ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చేపట్టనున్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల బదిలీ చేపట్టున్నారు. సాధారణ బదిలీలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో లోకల్, జోనల్, మల్టీ జోనల్, జిల్లా, రాష్ట్ర స్థాయి, సచివాలయ స్థాయి ఉద్యోగులకు ఊరట లభించనుంది. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. –అక్షర దర్బార్, హైదరాబాద్

- ముగిసిన ఎంపీపీలు, ఎంపీటీసీల పదవీకాలం
- రేపటి నుంచి మండల పరిషతుల్లో విధుల్లోకి స్పెషలాఫీర్లు..
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- జూలై 4తో ముగియనున్న జిల్లా పరిషత్, జెడ్పీటీసీల పాలన
- 5 నుంచి జడ్పీల్లో ప్రత్యేకాధికారుల చేతుల్లోకి పగ్గాలు..
- స్పెషల్ ఆఫీసర్ గా కలెక్టర్ లేదా ఏసీలకు బాధ్యతలు?
- స్థానిక సంస్థల ఎన్నికలపై రాని స్పష్టత
- రిజర్వేషన్లు, కుల గణన తర్వాతే ఎలక్షన్స్ !
- పరిషత్ లలో ప్రత్యేక పాలన

పరిషత్‌లలో ప్రత్యేక పాలన

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

జిల్లా, మండల పరిషత్‌లలో ప్రత్యేక అధికారుల పాలనకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పాలన కొనసాగుతోంది. ఇక నేడు (బుధవారం) మండల పరిషత్ అధ్యక్షులు, ఎంపీటీసీల పాలన ముగిసింది. రేపు (గురువారం) జిల్లా పరిషత్ ఛైర్మన్లు, జెడ్పీటీసీల పదవీకాలం ముగియనుంది. దీంతో మండల, జిల్లా పరిషత్‌లలో ప్రత్యేక పాలన అనివార్యమైంది. ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపే అవకాశం లేకపోవడంతో రోజువారీ కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తోంది. ఈక్రమంలోనే మండల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులుగా జిల్లా స్థాయి అధికారులను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రేపటి నుంచి విధుల్లో చేరాలని స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లా పరిషత్‌లకు సైతం ఆయా జిల్లా కలెక్టర్ లేదా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. జిల్లా పరిషత్ లో స్పెషల్ ఆఫీసర్లు శుక్రవారం నుంచి విధుల్లో చేరనున్నారు. దీనిపై గురువారం ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రానుంది.

- ఐదేళ్లలో తమదైన ముద్ర

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొత్తం 73 మంది జెడ్పీటీసీ సభ్యులు ఉన్నారు. రేపటితో వీరి పదవీకాలం ముగియనుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 1తో గ్రామ పంచాయతీల్లో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. ఎన్నికల నిర్వహణ సాధ్యం కాని కారణంగా ప్రభుత్వం ఫిబ్రవరి 2 నుంచి గ్రామపంచాయతీల్లో స్పెషలాఫీర్ల పాలన తీసుకొచ్చింది. ఇప్పుడు మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో సైతం ప్రత్యేక అధికారుల పాలన రానుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో పంచాయతీల తరహాలోనే మండల, జిల్లా పరిషత్‌లలో ప్రత్యేక అధికారుల పాలన అందుబాటులోకి రానుంది. స్థానిక సంస్థలకు చివరిసారిగా 2019లో ఎన్నికలు జరిగాయి. మండల పరిషత్ కు ఎన్నికైన ఎంపీటీసీలు 2019 జూలై 4 న పదవీ బాధ్యతల ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో బుధవారంతో ఎంపీటీసీల ఐదేళ్ల పదవీకాలం ముగిసింది. ఆయా జిల్లా పరిషత్ కు ఎన్నికైన జడ్పీటీసీలు 2019 జూలై 5న పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. వీరి ఐదేళ్ల పదవి కాలం గురువారంతో ముగిసిపోనుంది. జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు ఐదేళ్లపాటు పదవిలో కొనసాగారు. తమ ప్రాదేశిక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారు. కొందరు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు రాజకీయంగా తమదైన ముద్రవేశారు. ఎంపీటీసీల పదవీకాలం బుధవారం ముగిసిపోవడంతో ఆయా మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఆయా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులను మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ గా నియమించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది. జిల్లా పరిషత్ ఛైర్మన్లు, జడ్పీటీసీల పదవీకాలం గురువారంతో ముగిసిపోనుంది. ఈ నేపథ్యంలో కొన్ని జిల్లా పరిషత్ లలో బుధవారం జెడ్పీటీసీల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. మరికొన్ని జిల్లా పరిషత్ లలో గురువారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరగనుంది. గతంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ ల పదవీకాలం ముగిసిన సమయంలో ఎన్నికలు జరగకపోతే స్పెషల్ ఆఫీసర్ గా కలెక్టర్ కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈసారి ఆయా జిల్లాలో ప్రత్యేకంగా స్థానిక సంస్థలకు అదనపు కలెక్టర్ ఉన్నందున జడ్పీ ఛైర్మన్ స్పెషల్ ఆఫీసర్ గా అదనపు కలెక్టర్ ను నియమించే అవకాశం కూడా లేకపోలేదని తెలుస్తుంది.

- రిజర్వేషన్లు, కుల గణన తర్వాతే..

లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత సర్పంచ్, మండల, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిస్తారని అంతా భావించారు. కానీ వివిధ కారణాలతో వాయిదా పడ్డాయి. బీసీ కులగనణ ఆధారంగా స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఎన్నికలకు సిద్ధమైనప్పటికీ నిర్వహణ సాధ్యమయ్యే అవకాశంలేదు. రిజర్వేషన్లు, ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బందికి శిక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. వీటికి కనీసం రెండు నుంచి మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే 2018లో పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు పదేళ్లపాటు ఒకే రిజర్వేషన్ కొనసాగేలా చట్టం తీసుకొచ్చింది. దాని ప్రకారమే 2019లో ఎన్నికలు నిర్వహించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి సర్కార్ ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారంగానే ఎన్నికల నిర్వహిస్తుందా ..? లేక చట్ట సవరణతో కొత్త రిజర్వేషన్లను ప్రకటిస్తుందా..? అన్నదానిపై అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మరో పక్క బీసీ కుల గణనకు కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా కుల గణనకు చాలా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో ఓ పక్క కులగణన, మరోపక్క రిజర్వేషన్ల ప్రక్రియ లాంటి కారణాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు మరింత సమయం పట్టే అవకాశం కనిపిస్తుంది.

జంక్షన్లను పరిశీలిస్తున్న సీపీ

ట్రాఫిక్ జంక్షన్లను పరిశీలించిన సీపీ

- పోలీసు అధికారులకు పలు సూచనలు

అక్షర దర్బార్, హనుమకొండ: ట్రాఫిక్ రద్దీ నియంత్రణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం హనుమకొండ ప్రాంతంలో పలు ట్రాఫిక్ జంక్షన్లను క్షేత్ర స్థాయిలో ట్రాఫిక్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా మర్కజీ పాఠశాల వద్ద మూసివేసిన ట్రాఫిక్ జంక్షన్ పరిశీలించారు. మర్కజీ జంక్షన్ వద్ద మూసి వేయడం ద్వారా కుమార్‌పల్లి మార్కెట్, ఈదుల వాగు, పెద్దమ్మగడ్డ ఆ క్రింది ప్రాంతాలకు వేళ్లే వాహనదారులు మిషన్ హస్పటల్ వద్ద యూ టర్న్ నుండి రాంగ్ రూట్‌లో వాహనదారులు ప్రయాణిస్తుండంతో పాటు, నయింనగర్ ప్రాంతంలోని ప్రధాన రోడ్డు మార్గంలోని బ్రిడ్జ్ పనులు కోనసాగుతుందడంతో కేయూసీ వైపు వేళ్లే వాహనదారులకు మర్కజీ జంక్షన్ వద్ద డివైడర్‌ను మూసి వేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు పోలీస్ అధికారులకు పలు విన్నపాలు రావడంతో దీనిపై స్పందించిన పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో మర్కజీ జంక్షన్ పరిశీలించారు. ఈ జంక్షన్ తిరిగి పున:ప్రారంభించడం ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో కలిగే సానుకూల పరిణామాలపై పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత స్థితిగతుల దృష్యా వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మర్కజీ జంక్షన్ వద్ద మూసి డివైడర్లను తోలిగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులకు ఆదేశించారు. ఈ జంక్షన్ నుండి ప్రయాణించే వాహనాల సంఖ్య దృష్టిలో ఉంచుకుని ఈ జంక్షన్ వద్ద విధులు నిర్వహించేందుకు ఏఆర్ పోలీస్ సిబ్బందిని వినియోగించుకోవాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఆదాలత్ జంక్షన్‌ను పరిశీలించారు. ఈ జంక్షన్‌తో పాటు నగరంలోని ఇతర జంక్షన్లలో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడంతో గతంలో ఏర్పాటు చేసిన పాత ట్రాఫిక్ సిగ్నల్ కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ అడ్డుగా నిలవడంతో వాహనదారులకు సిగ్నల్స్ సరిగా కనిపించ ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ పాత ట్రాఫిక్ సిగ్నల్స్ తొలిగించి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసేందుకుగాను ట్రాఫిక్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ట్రాఫిక్ ఏసీపీ సత్యనారయణ, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్లు షూకూర్, నాగబాబు, హనుకొండ ఇన్ స్పెక్టర్ సతీష్ ఉన్నారు.

తాడిచర్ల పీఏసీఎస్ సర్వ సభ్య సమావేశం

అక్షర దర్బార్ మల్హర్ : తాడిచర్ల పీఏసీఎస్ ప్రత్యేక సర్వ సభ్య సమావేశం బుధవారం కొయ్యూర్ రైతు వేదికలో నిర్వహించారు. కార్యక్రమంలో రైతు భరోసా పథకంపై రైతుల సలహాలు, సూచనలు తీసుకున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ భాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ మల్క ప్రకాశ్ రావు, ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు, జెడ్పీటీసీ అయిత కోమల – రాజిరెడ్డి, ఎంపీటీసీ అవిరినేని ప్రకాశ్ రావు, డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, బానోత్ సమ్మక్క– కిషన్, సంగెం రమేష్, మండల వ్యవసాయధికారి సుధాకర్, ఇన్ స్పెక్టర్ శ్రవణ్ రెడ్డి, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

పరకాల సీఐగా క్రాంతి కుమార్ బాధ్యతలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల నూతన సీఐగా వడ్లూరి క్రాంతి కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుమునుపు ఆత్మకూర్ స్టేషన్ లో సీఐగా బాధ్యతలు నిర్వహించిన క్రాంతి కుమార్ పరకాల పోలీస్ స్టేషన్ బదిలీ అయ్యారు. ఇక్కడ సీఐగా పనిచేసిన రవి రాజా వీఆర్ వరంగల్ కు వెళ్లారు.

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

మంత్రి శ్రీధర్ బాబు

అక్షర దర్బార్, మల్హర్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. బుధవారం మల్హార్ రావు మండలం వల్లెంకుంట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన జరిగేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరగా స్పందించిన మంత్రి అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారంగా 317 రాష్ట్రపతి ఉత్తర్వులు తయారు చేశారని అన్నారు. ఉద్యోగుల సమస్యలను గుర్తించిన ప్రభుత్వం సవరణ చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జెడ్పీ సీఈవో విజయ లక్ష్మి, డీఆర్డీవో నరేష్, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, మండల ప్రత్యేక అధికారి అవినాష్, ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బుధవారం మల్హర్ మండలంలోని రుద్రారం నుండి కొయ్యూరుకు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఆర్అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేకాధికారి అవినాష్, జెడ్పీ సీఈవో విజయ లక్ష్మి, డీఆర్డీవో నరేష్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి ఈనెల 29 నుంచి ఆగష్టు 3 వరకు నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణబాబు తెలిపారు. జిల్లా వాస్తవ్యులు ఎవరైనా సుప్రీంకోర్టులో కేసులు ఎదుర్కొంటున్నట్లయితే భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శిని గానీ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శిని సంప్రదించాలని కోరారు. వివరాలకు 040 – 23446723 నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

మాట్లాడుతున్న ఏఐఎఫ్ డీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

నేటి విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలి

ఏఐఎఫ్ డీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేష్

అక్షర దర్బార్, నర్సంపేట : నేటి విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎఫ్ డీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ.. దేశంలో వివిధ యూనివర్సిటీలకు ఒకే పరీక్ష విధానం పెట్టడం సరైంది కాదని, నీట్ పరీక్షను రద్దు చేయాలని కోరారు. నేడు జరిగే జాతీయ బంద్ కు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి మార్త నాగరాజు, డివిజన్ కమిటీ సభ్యులు రాకేష్, సాంబారి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి
- చెన్నారావు పేట తహసీల్ కార్యాలయంలో తనిఖీ

అక్షర దర్బార్, చెన్నారావుపేట : ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అధికారులకు ఆదేశించారు. బుధవారం చెన్నారావుపేట తహసీల్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ధరణి రికార్డులను పరిశీలించారు. అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పారదర్శకతతో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే ధరణి దరఖాస్తులను క్లియర్ చేయాలని, పెండింగ్ లేకుండా క్లియరెన్స్ వేగంగా జరుగాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ కృష్ణవేణి, తహసీల్దార్ ఫణి కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలి

ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం చెన్నారావుపేట మండలం తిమ్మరాయనిపాడు గ్రామంలో సర్వే నంబర్ 70లో పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ ను రైతులు కోరిన మేరకు, కలెక్టర్ గ్రామంలో సందర్శించారు. సర్వే నంబర్ 70లో అటవీ భూమి ఉందని, నిబంధనల ప్రకారం ఈ భూమికి అసైన్మెంట్ పట్టాలు వర్తించవని తహశీల్దార్ కలెక్టర్ కు వివరించగా, ఆర్వోఎఫ్ ఆర్ పట్టాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

వారం రోజుల్లోగా పనులు పూర్తి కావాలి

అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులన్నీ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉప్పరపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. వారం రోజుల అనంతరం పాఠశాలలను మళ్లీ సందర్శిస్తానని, అప్పటిలోగా పనులు పూర్తి చేయాలని కోరారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ ఫణి కుమార్, ఇంచార్జి ఎంపీడీఓ ప్రసాద్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

అక్షర దర్బార్, మంగపేట : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోని గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మంగపేట మండలం సోషల్ మీడియా ఇన్చార్జి గుడివాడ శ్రీహరి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ రోగాలు విజృంభిస్తాయని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రతి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

నాయకులకు పదవీ విరమణ ఉండదు

- రాజకీయ నాయకులు ప్రజా సంక్షేమానికి పాటుపడాలి
- ఎంపీపీ, ఎంపీటీసీలకు వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి

అక్షర దర్బార్, పరకాల: రాజకీయ నాయకులకు పదవీ విరమణ ఉండదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం నడికూడ మండల కేంద్రంలో నడికూడ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షత ఎంపీపీ, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పరకాల ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని నడికూడ ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి, ఎంపీటీసీలు బుర్ర దీప దేవేందర్, పర్నం శ్రీలత మల్లారెడ్డి, సతీష్, అప్పం చేరాలును సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా ప్రజా సంక్షేమానికి రాజకీయ నాయకులు పనిచేయాలని అన్నారు. నడికూడ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

సొంత గూటికి కేకే

- ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కేశవరావు
- బీఆర్ఎస్ పార్టీకి ఇది వరకే గుడ్‌బై..
- త్వరలో ఎంపీ పదవికి రాజీనామా!

అక్షర దర్బార్, ఢిల్లీ : బీఆర్ఎస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కె కేశవరావు సొంతగూటికి చేరారు. బీఆర్ఎస్ పార్టీకి ఇది వరకే గుడ్‌బై చెప్పిన ఆయన బుధవారం హస్తం పార్టీలో చేరారు. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి కేశవరావుని ఆహ్వానించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపదాస్ మున్షీ, సీనియర్ నేత కేసీ వేణుగోపాల్, మధు యాష్కీ గౌడ్ పాల్గొన్నారు. కాగా, కాంగ్రెస్‌లో చేరిక నేపథ్యంలో కేకే తన ఎంపీ పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.

- కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు..

బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్‌గా వ్యవహరించిన కేకే అధినేత కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు అనే పేరుంది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. పార్టీలు మారినా పదవులు వరిస్తూనే వచ్చాయి. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ బలహీనపడటంతో ఆయన కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ ఆయనకు పదవులతో పాటు ప్రాధాన్యత కూడా కల్పించారు. కాగా, ఇటీవల రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక కేకే కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయనతో భేటీ అయ్యారు. అనంతరం కేకేతోపాటు ఆమె కూతురు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి బీఆర్ఎస్‌ను వీడారు. విజయలక్ష్మి మే నెలలోనే కాంగ్రెస్ కండువా కప్పుకోగా కేకే మాత్రం ఇంకా పార్టీలో చేరలేదు. ఈనేపథ్యంలో ఇవాళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఢిల్లీలో ఏఐసీసీ పెద్దల సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.

ఉపాధి పని చేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు లావణ్య రాజు

ఉపాధి కూలీగా ఎంపీటీసీ సభ్యురాలు

- అభివృద్ధి పనులకు సొంత డబ్బు పెట్టుబడి
- ప్రభుత్వం నుంచి అందని బిల్లులు
- వడ్డీతో తడిసి మోపైడైన అప్పు
- చివరకు కూలీలతో కలిసి ఉపాధి బాట

అక్షర దర్బార్, పరకాల: అభివృద్ధి అభివృద్ధి కోసం తపించిన ఎంపీటీసీ సభ్యురాలు తాను చేసిన పనులకు ప్రభుత్వం నుంచి చెల్లింపులు లేకపోవడంతో చివరికి స్థానిక కూలీలతో కలిసి ఉపాధి హామీ పనులకు వెళ్తున్న ఉదంతం ఇది. హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని కంఠాత్మకూరు గ్రామంలో ఈ పరిస్థితి చోటుచేసుకుంది. 2019 పరిషత్ ఎన్నికల్లో కంఠాత్మకూరు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం నుంచి గుండెబోయిన లావణ్య రాజు ఎంపీటీసీ సభ్యురాలుగా గెలుపొందారు. ప్రజాసేవ చేయాలని, అభివృద్ధికి తోడ్పడాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన ఆమె గ్రామంలో గత ఐదేళ్లలో సీసీ రోడ్లతో నిర్మాణంతో పాటు ఇతర అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇచ్చారు. కాంట్రాక్టర్లు ఎవరు కూడా ముందుకు రాని పరిస్థితుల్లో ఆమె సొంత డబ్బు పెట్టుబడి పెట్టి పనులు చేశారు. ఒక దశలో ఈ పనుల కోసం అందిన చోటల్లా అప్పు చేశారు. చివరకు వడ్డీ తడిసి అప్పు మోపైడైంది. కానీ, ప్రభుత్వం నుంచి చేసిన పనులకు బిల్లులు రాలేదు. అభివృద్ధి పనులకు చెల్లింపులు జరపాలని పలు మార్లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఈ విషయమై వివిధ సందర్భాల్లో సర్కారు దృష్టికి తీసుకెళ్లారు. అయినా లావణ్య రాజు చేసిన పనులకు ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి బిల్లులు రాలేదు. ఈ నేపథ్యంలో చేతిలో చిల్లి గవ్వ లేని పరిస్థితి తలెత్తింది. దీంతో ఎంపీటీసీ సభ్యురాలు లావణ్య రాజు ఇటీవలి కాలంగా స్థానిక కూలీలతో కలిసి గ్రామంలో ఉపాధి పనులకు వెళ్తున్నారు. పని దినాల్లో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి చేసిన పనులకు బిల్లులు రాకపోవడం వల్ల తాను కూలిగా మారాల్సి వచ్చిందని, ఉపాధి పనులు చేస్తున్నానని ఎంపీటీసీ సభ్యురాలు లావణ్య రాజు తెలిపారు. ఈమె భర్త రాజు గతంలో కంఠాత్మకూర్ సర్పంచ్ గా పనిచేశారు. దంపతులు ఇద్దరు కూడా గ్రామంలో ప్రజాసేవలో ఉన్నారు.

సమన్వయంతో పనిచేద్దాం

- ఈవీడీఎం కమిషనర్ ఏవీ రంగనాథ్

అక్షర దర్బార్, హైదరాబాద్ : వర్షాకాలం వేళ ఈవీడీఎం విభాగం పోలీసులు సమన్వయంతో పని చేసి నగరంలో వర్షపు నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకుందామని జీహెచ్ఎంసీ ఎన్ ఫోర్స్ మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని నగరంలో వర్షంనీరు రోడ్లపై నిలిచిపోకుండా ముందస్తు జాగ్రత్త పడేందుకు ఈవీడీఎం కమిషనర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అదనపు కమిషనర్ తో పాటు ట్రై కమిషనరేట్ల (హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ) పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా అధిక వర్షపాతం నమోదైనప్పుడు అక్రమణలకు గురైన ప్రాంతాలతోపాటు, వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు నిలువకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తే విధంగా ఫుట్ పాత్‌లపై ఆక్రమణ చేసి వ్యాపారాలు నిర్వహించేవారిని వారిని తొలగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. అంతేగాక ట్రాఫిక్ అధికారులు తమ పరిధిలోని ప్రధాన వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించి వరద నీరు త్వరగా తరలించే మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

213 మంది ఖైదీల విడుదల

సత్ప్రవర్తన కారణంగా విడుదల చేస్తూ ప్రకటన

బంధువుల రాకతో సందడిగా జైలు ప్రాంగణం

విడుదలైన ఖైదీలు

అక్షర దర్బార్, హైదరాబాద్ : చర్లపల్లి జైలు నుంచి మొత్తం 213 మంది ఖైదీలు విడుదల య్యారు. సత్ప్రవర్తన కనబర్చిన ఖైదీలను విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్న ఖైదీలను చర్లపల్లికి తీసుకొచ్చి విడుదలచేశారు. ఖైదీల విడుదలకు సంబంధించి హోంశాఖ కార్యదర్శి ఇటీవల జీవో నెంబర్ 37 జారీ చేశారు. విడుదలైన ఖైదీల్లో జీవిత ఖైదీలతోపాటు ఇతర శిక్షలు పడిన ఖైదీలు కూడా ఉన్నారు. చాలారోజుల తర్వాత ఖైదీలు బయటికి రావడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. జైళ్ల శాఖ అత్యున్నత స్థాయి కమిటీ మొత్తం 231 మంది ఖైదీల విడుదలకు సిఫారసు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. దీంతో 213 మంది ఖైదీల విడుదలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదముద్ర వేశారు. అధికారిక ప్రక్రియ అంతా పూర్తిచేసి ఇవాళ విడుదల చేశారు. అయితే ఖైదీలను షరతులతో విడుదల చేశారు. ఈ షరతుల ప్రకారం.. ప్రతి ఖైదీ బయటకు వెళ్ళిన తర్వాత శాంతియుతంగా సత్ప్రవర్తన కలిగి ఉంటానని, లేదంటే తిరిగి శిక్ష అనుభవిస్తానని రూ.50 వేలకు వ్యక్తిగత పూచికత్తుతో బాండ్ ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో విధించిన శిక్షాకాలం పూర్తయ్యే వరకు వారి గ్రామ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో ప్రతి మూడు నెలలకు ఒకసారి హాజరు కావాల్సి ఉంటుంది. మళ్ళీ ఏదైనా నేరం చేస్తే రద్దు చేసిన శిక్షను తిరిగి అమలు చేస్తారు.

మంత్రివర్గ విస్తరణ వాయిదా ?

- పీసీసీ అధ్యక్ష పదవి ఎంపిక కూడా...!
- ఏకాభిప్రాయం కుదరకపోవడమే కారణం..
- బీఆర్ఎస్ శాసనసభ్యుల చేరిక పూర్తయిన తర్వాతే ముందుకు..
- పదిరోజుల తర్వాత మరోసారి సమావేశం అయ్యే అవకాశం
- కాంగ్రెస్‌లో తీవ్ర ఉత్కంఠ రేపుతున్న ఢిల్లీ పరిణామాలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్ర కేబినెట్ విస్తరణ వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఆరు మంత్రి పదవులు భర్తీ చేయాలని భావించినా ఏకాభిప్రాయం కుదరకపోవడంతో వాయిదా వేసినట్లు సమాచారం. బీఆర్ఎస్ నుంచి శాసనసభ్యుల చేరికలు పూర్తయిన తర్వాతే ముందుకువెళ్లాలని హైకమాండ్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. వారం పది రోజుల తర్వాతే మరోసారి సమావేశమై పీసీసీ చీఫ్ ఎంపికతో పాటు మంత్రివర్గ విస్తరణపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈనెల 4న తెలంగాణ మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వార్తలు షికారు చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కూడా మీడియాకు లీకులిచ్చారు. కానీ నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో.. మంత్రివర్గ విస్తరణ వాయిదా పడినట్లు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్ష పదవి ఎంపిక కూడా వాయిదా వేసినట్లు సమాచారం. నేతల మధ్య ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతనే కేబినెట్ విస్తరణ చేపట్టాలని హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. వారం, పది రోజుల తర్వాత మరోసారి భేటీ కావాలని నిర్ణయించినట్లు సమాచారం. పీసీసీ అధ్యక్ష నియామకంలో బీసీలకు అవకాశం కల్పించాలని ఒక అభిప్రాయానికి వచ్చినప్పటికీ, ఎవరికి ఇవ్వాలో నిర్ణయం తీసుకోలేకపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో నిర్ణయం తీసుకోవడం కంటే కొంత సమయం వేచి చూసి ఆ తరువాత చర్చించడం మంచిదని అగ్రనేతలు అభిప్రాయపడినట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో చోటు కల్పించాల్సిన ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో కేబినెట్ విస్తరణ కూడా తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం. కాగా ఢిల్లీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి.

రూ.10 కోట్లతో పరార్..

అక్షర దర్బార్, జనగామ: రైతులకు ఎగనామం పెట్టి రూ. పది కోట్లతో వ్యాపారులు ఉడాయించిన ఘటన జనగామ జిల్లాలో కలకలంరేపింది. దీంతో తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడి మధుకర్, అంచూరి సంతోష్ ఐపీ పెట్టి పరారయ్యారని బాధితులు ఆరోపించారు. రూ.10 కోట్లతో ఉడాయించారని బుధవారం ఆందోళనకు దిగారు. వ్యాపారులు నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణం వద్ద పనులు నిలిపివేయాలని ఫ్లెక్సీ కట్టి నిరసన తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుల నుంచి సమాచారం సేకరించారు.

CINEMA

బుధవారం, జూలై 3, 2024



12న ఇండియన్`2

ఇండియన్ఫిలిం ఇండస్ట్రీతో పాటు గ్లోబల్ఆడియెన్స్ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఇండియన్2 కమల్హాసన్`శంకర్కాంబోలో భారతీయుడుకు సీక్వెల్గా వస్తోంది. జులై 12న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్లో బిజీగా మారిపోయింది కమల్హాసన్టీం. ఇటీవలే రిలీజ్చేసిన ట్రైలర్సినిమాపై సూపర్బజ్క్రియేట్చేస్తోంది. రిలీజ్కు ముందే మరో క్రేజీ వార్త నెట్టింట సందడి చేస్తోంది. ఇండియన్2 ఐమ్యాక్స్వెర్షన్లో కూడా సందడి చేయనుంది. తాజా సమాచారం ప్రకారం సింగపూర్లో ఈ వెర్షన్అందుబాటులో ఉండనుంది. కమల్హాసన్అభిమానులకు ఇక విజువల్ట్రీట్పక్కా అని ఈ వార్త చెప్పకనే చెబుతోంది. కమల్హాసన్కు ప్రపంచవ్యాప్తంగా ఏ రేంజ్లో ఫాలోయింగ్ఉందో ఈ అప్డేట్మరోసారి చెప్పకనే చెబుతోంది. మరి ఇండియాలో కూడా ఐమాక్స్వెర్షన్రిలీజ్చేస్తారా.. అనేది తెలియాల్సి ఉంది. మేకర్స్ఇప్పటికే ఇండియన్2 నుంచి లాంచ్చేసిన గ్లింప్స్సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. పాన్ఇండియా కథాంశంతో తెరకెక్కుతోన్న ఈ మూవీలో ఎస్జే సూర్య, బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్బ్రహ్మానందం, మధుబాల, రకుల్ప్రీత్సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీని లైకా ప్రొడక్షన్స్`రెడ్జియాంట్మూవీస్పై ఉదయనిధి స్టాలిన్`సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు.

మోక్షజ్ఞ ఎంట్రీ కోసం వెయిటింగ్

నందమూరి కుటుంబం నుంచి మరో వారసుడి తెర ప్రవేశం ఖాయమైనట్టే. అగ్ర కథానాయకుడు బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఈ ఏడాదే కెమెరా ముందుకొస్తున్నారు. ఇటీవల జరిగిన ఓ సినిమా వేడుకలో ఆ సంకేతాలిచ్చారు బాలకృష్ణ. ప్రస్తుతం మోక్షజ్ఞ అందుకు సంబంధించిన సన్నాహాల్లోనే ఉన్నట్టు తెలుస్తోంది. తాజాగా ఆయన ఓ ఫొటోషూట్లో పాల్గొనగా, అందులోని కొన్ని లుక్స్ బయటికొచ్చాయి. అప్పటినుంచి సామాజిక మాధ్యమాల్లో మోక్షజ్ఞ తెర ప్రవేశంపై ఆసక్తికరమైన చర్చ సాగుతోంది. పలువురు యువ దర్శకులు ఆయన కోసం కథలు సిద్ధం చేసినట్టు సమాచారం. అందులో 'హను`మాన్' ఫేమ్ ప్రశాంత్ వర్మ కూడా ఉన్నట్టు తెలుస్తోంది.

వెట్రిమారన్ లో రుహానీ శర్మ

రీసెంట్గా స్టార్అనే తమిళ సినిమాతో హిట్కొట్టిన కెవిన్హాజాగా నటిస్తున్న చిత్రం 'మాస్క్'. దిగ్గజ దర్శకుడు వెట్రిమారన్నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఆండ్రియా నెగెటివ్రోల్లో కీలక పాత్ర పోషిస్తుండగా. హీరోయిన్గా రుహానీ శర్మ ను ఎంపిక చేశారు. ఈ చిత్రం ద్వారా విక్రమన్అశోక్దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ప్రస్తుతం తెలుగు, హిందీ చిత్రాల్లో బిజీగా ఉన్న రుహానీ శర్మ ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్మీడియాలో ఓ పోస్టు చేసింది. నేను తమిళ పరిశ్రమలో అడుగు పెట్టడానికి ఇలాంటి మంచి చిత్రంలో అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొంది.

మిడిల్ క్లాస్ మహిళగా నివేదా

మలయాళ బ్యూటీ నివేదా థామస్ ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టి వైరల్ అయిన విషయం తెలిసిందే. 'కొంతకాలం గడిచింది.. కానీ.. చివరిగా!' అంటూ నర్మగర్భంగా పోస్ట్లో అక్షరాలను పొందుపరిచింది నివేద. ఇక ఈ పోస్ట్ చూసిన కొందరు నెటిజన్లు నివేతా పెళ్లి చేసుకోబోతుంది అంటూ కామెంట్లు పెట్టగా.. మరికొందరు మూవీ అప్డేట్ అయ్యింటుందని కామెంట్లు పెట్టారు.

దడ పుట్టిస్తున్న 'తంగలాన్' ట్రైలర్

చియాన్ విక్రమ్, పా.రంజిత్ కాంబినేషన్లో తెరకెక్కిన 'తంగలాన్' చిత్రం నుంచి త్వరలోనే ప్రతి ఒక్కరినీ భయపెట్టే అద్భుతమైన ట్రైలర్ రాబోతుందని ఆ చిత్ర సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ తెలిపారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన బ్యాక్గ్రౌండ్ స్కోర్ పూర్తయిందని ఆయన వెల్లడిరచారు. ఈ మేరకు జీవీ ప్రకాష్ కుమార్ తన ఎక్స్ హ్యాండిల్లోరీసెంట్గా ఓ ట్వీట్ చేశారు. తంగలాన్' బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కంపోజింగ్ పూర్తయింది. ఈ సినిమాకు నా బెస్ట్ ఎఫర్ట్ చేశాను. ఈ అద్భుతమైన చిత్రం కోసం ఎదురు చూస్తున్నా. ప్రేక్షకులను విస్మయానికి గురిచేసే భయంకరమైన, అద్భుతమైన ట్రైలర్ త్వరలోనే విడుదల కానుంది. భారతీయ చిత్రపరిశ్రమ ఈ సినిమా కోసం అమితాసక్తితో ఎదురు చూస్తుంది' అని జీవీ ప్రకాష్ కుమార్ పేర్కొన్నారు.